ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.06.2024 సమయం 1230 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు.
2. జమ్ము కాశ్మీర్ లోని శ్రీనగర్ లో జరిగిన ప్రధాన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.
3. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ముందు సంప్రదింపుల్లో భాగంగా ఈ రోజు రైతు సంఘాల ప్రతినిధులు, వ్యవసాయా ఆర్థికవేత్తలతో సమావేశం జరిపారు.
4. ఐసిసి t 20 ప్రపంచ కప్పు పోటీలో ఈరోజు జరిగే మ్యాచ్లో ఇంగ్లాండ్ సౌత్ ఆఫ్రికా తో సెయింట్ లూసియా లో తలపడుతుంది.

అంతర్జాతీయ యోగా దినోత్సవం పదవ సంచికను ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు. మనదేశంలో ప్రధాన కార్యక్రమం జమ్ము కాశ్మీర్లోని శ్రీనగర్లో జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఉదయం డల్ సరస్సు తీరంలో ఉన్న షేర్ ఏ కాశ్మీర్ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ సెంటర్లో 7000 మందితో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ఉదయం యోగా చేశారు ఈ సందర్భంగా ఆయన భౌతిక మానసిక ఆధ్యాత్మిక పెరుగుదలకు యోగ చేసే మేలు గురించి ప్రత్యేకంగా చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరి ప్రధానమంత్రి దేశ ప్రజలకు యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు అంతర్జాతీయ యోగా దినోత్సవం పదేళ్ల చారిత్రాత్మక ప్రయాణాన్ని పూర్తి చేసుకుందని 2014లో తాను అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని యునైటెడ్ నేషన్స్ కు ప్రతిపాదించగా 177 దేశాల మద్దతు లభించింది అని ఇది ఒక రికార్డు అని మోడీ చెప్పారు అప్పటినుంచి యోగ దినోత్సవం కొత్త రికార్డులు సృష్టిస్తుందని అన్నారు. ఈ ఏడది ఫ్రాన్స్ కి చెందిన 101 సంవత్సరాల మహిళ యోగ టీచర్ పద్మశ్రీ పురస్కారాన్ని ప్రదానం చేశారని ఆయన గుర్తు చేశారు తన జీవితంలో ఏనాడు భారత్ సందర్శించని ఆ మహిళ జీవితం యావత్తును యోగా గురించి అవగాహన కలిగించడానికి అంకితం చేశారని ప్రధానమంత్రి చెప్పారు. యోగ ద్వారా భౌగోళిక ఆరోగ్యం స్వస్థత చేకూరుతుందన్న సందేశాన్ని ఇచ్చేందుకు కోట్లాదిమంది ప్రజలు ఈరోజు యోగా చేస్తున్నారని ప్రధానమంత్రి అన్నారు. జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సింహ కేంద్ర మంత్రి ప్రతాప్ రావు గణపత్ రావు జాదవ్ మొదలైన వారు ప్రధానమంత్రి వెంట ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కూడా భారత రాయబార కార్యాలయాలు దౌత్య కార్యాలయాలు యోగా దినోత్సవం జరుపుకున్నాయి ఈ ఏడాది వ్యక్తి కోసం సమాజం కోసం యోగ అన్న ఇతివృత్తంతో యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు వ్యక్తి స్వస్థతను పెంపొందించడంతోపాటు సామాజిక సామరస్యానికి యోగ దోహదం చేస్తుందన్న ఉద్దేశంతో ఈ ఇతివృత్తాన్ని ఈ ఏడాది నిర్దేశించారు. దేశవ్యాప్తంగా అనేక చోట్ల కూడా యోగా దినోత్సవం జరుపుకుంటున్నారు. దేశ రాజధానిలో మంత్రులు అధికారులు యోగాసనాలు వేసి దినోత్సవాన్ని జరుపుకున్నారు కేంద్ర పార్లమెంటరీ

వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఢిల్లీలోని మిలీనియం పార్కులో యోగా దినోత్సవం లో పాల్గొనగా కేంద్ర మంత్రులు ప్రహ్లాద జోషి హెచ్డి కుమారస్వామి బిఎల్ వర్మ కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సైనిక సిబ్బంది ప్రధాన అధికారిగా నియమితులైన లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది భారత నౌకా దళ ప్రధాన అధికారి చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కూడా ఈ ఉదయం యోగాసనాలు వేశారు. మధ్యప్రదేశ్లో ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ భోపాల్ లోని లాల్ పెరేడ్ మైదానం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీహార్ లో కేంద్ర హోమ్ వ్యవహారాల సహాయం మంత్రి నిత్యానంద రాయి సమస్తిపూర్ జిల్లాలోని సరాయి రంజన్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి బిజెపి నాయకులు పాట్నాలో కార్యక్రమానికి హాజరయ్యారు.. సమాచార ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ ఆ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు తో కలిసి ఢిల్లీలో లోధి గార్డెన్ లో యోగాసనాలు వేశారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ అశ్విని వైష్ణవ్ యోగ భారత్ సంస్కృతిలో అత్యంత కీలకమైన నైపుణ్యమని వచ్చేందుకు కోట్లాదిమంది యోగ ప్రేమికులకు స్ఫూర్తినిస్తుందని ఆయన చెప్పారు యోగ సంప్రదాయాన్ని ప్రపంచమంతా జరుపుకోవడం అనేది భారత్ అదృష్టమని ఆయన అన్నారు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన సామూహిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నేతృత్వంలో యోగ ప్రపంచంలో ప్రతి మూలకి చేరుకుందని ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రజలు యోగాను తమ జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని నడ్డా పిలుపునిచ్చారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ జయశంకర్ దౌత్య అధికారులతో కలిసి యోగాసనాలు వేశారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ప్రధానమంత్రి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి పీకేఏ మిశ్రా, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి మన్సుఖ మండవియా రైతు సంక్షేమం వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మొదలైన వారు కూడా యోగ దినోత్సవాల్లో పాల్గొన్నారు. ఈరోజు పార్లమెంట్ భవన సముదాయంలో కూడా ఒక కార్యక్రమం జరిగింది లోక్సభ మాజీ స్పీకర్ ఓం బిర్లా ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ స్వస్థతకు ప్రాతిపదికగా అన్ని రకాల సరిహద్దులను మత సంస్కృతిక విభేదాలను

అధిగమించి ఏకీకృతమైన శక్తిగా నిలిచ్చిందని అన్నారు యోగ అనేది మన లోపల ఉన్న అంతర్గత శక్తిని వెలికి తీసేందుకు ఒక మాధ్యమం అని ఓం బిర్లా చెప్పారు.

**FM- PRE BUDGET MEET**: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ కి ముందు జరిపే సంప్రదింపుల్లో భాగంగా ఈరోజు రైతు సంఘాల ప్రతినిధులు వ్యవసాయ ఆర్థిక వేత్తలతో న్యూఢిల్లీలో సమావేశం అయ్యారు సార్వత్రిక బడ్జెట్ కి ముందుగా ఆర్థిక మంత్రి ప్రతిఏటా వివిధ రంగాల ప్రతినిధులు నిపుణులతో సంప్రదింపులు నిర్వహిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఆర్థిక శాఖ కార్యదర్శి టీవీ సోమనాథన్ ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వర్ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఉన్నత అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు అంతకుముందు ఆర్థిక మంత్రి ఆర్థిక పెట్టుబడి మార్కెట్ల రంగం పారిశ్రామిక దిగ్గజాలు సంఘాల ప్రతినిధులు నిపుణులు ఆర్థికవేత్తలతో కూడా బడ్జెట్ ముందస్తు చర్చలు జరిపారు.

**HC-ED-KEJRIWAL BAIL:** delhi మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు విచారణ న్యాయస్థానం బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ enforcement డైరెక్టరేట్ ఈరోజు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేజ్రీవాల్ బెయిల్ నిలుపు చేయాలని కోరుతూ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈ అంశంపై అత్యవసర విచారణ కోరింది 48 గంటల పాటు కేచరివాల్ నిలుపు చేయాలని విజ్ఞప్తి చేస్తుంది. లక్ష రూపాయల పూచి కత్తుపై ఢిల్లీలోని rouse ఎవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్ కు అంతకుముందు మంజూరు చేస్తుంది. విచారణ న్యాయస్థానం ఉత్తర్వులను ఇంతవరకు అప్లోడ్ చేయని కారణంగా ఏ షరతుల పై బైల్ ఇచ్చారో తమకు సమాచారం లేదని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర తరఫున ఎడిషనల్ సోలిసెట్ జనరల్ ఎస్వీ రాజు చెప్పారు. బెయిల్ దరఖాస్తును వ్యతిరేకించేందుకు తమకు పూర్తి అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన కోర్టుకు తెలియచేశారు. బెయిల్ ఉత్తర్వులకు నిలుపు చేయాలని వీలైనంత త్వరగా విచారణ చేపట్టాలని ఆయన కోరారు.

2024 యుజిసి నెట్ పరీక్షకు సంబంధించి సిబిఐ కేసు నమోదు చేసింది. విద్యాశాఖ కార్యదర్శి కి గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదు చేశారు. యూజీసీ నెట్ పరీక్ష జరపడంలో అవకతవకలు జరిగాయని అంటూ ఈ ఫిర్యాదు నమోదయింది. నేరపూరితమైన కుట్ర మోసానికి సంబంధించిన సెక్షన్ల కింద ఈ కేసు నమోదు చేశారు.

--------

మనదేశంలో రెండు రోజులపాటు పర్యటించేందుకు బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా ఈరోజు న్యూఢిల్లీ చేరుకుంటారు తన పర్యటనలో భాగంగా ఆమె ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక సమావేశం జరపడంతో పాటు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకాడ్ ను కలుసుకుంటారు

**WORLD-MUSIC DAY-NAGALAND**: ఈరోజు ప్రపంచ సంగీత దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు సంగీతానికి భాషలకతీతంగా సార్వజనీనంగా గల శక్తిని గుర్తించేందుకు ప్రపంచ సాంఘిక దినోత్సవం జరుపుకుంటారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా సంగీత విద్వాంసులు , సంగీత ప్రేమికులు అనేక కార్యక్రమాలు జరుపుతారు నాగాలాండ్ లో రాష్ట్ర వ్యాప్తంగా సంగీత విద్వాంసులు గాయకులు ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**DAY T20 WORLD CUP:** టి20 క్రికెట్ ప్రపంచ కప్ పోటీల్లో సూపర్ ఎయిట్ దశలో ఆస్ట్రేలియా బంగ్లాదేశ్ ను 28 పరుగుల తిడతో ఓడించింది యాంటీ గ్వా లోని సర్ వివిఎన్ రీచార్జ్ స్టేడియంలో జరిగిన మ్యాచ్లో డక్వర్త్ లూయిస్ మెథడ్ లో ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా విజయం సాధించింది. బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 8 వికట్ల నష్టానికి 140 పరుగులు చేయగా వర్షం కారణంగా కుదించిన మ్యాచ్లో ఆస్ట్రేలియా రెండు వికెట్ల నష్టానికి 100 పరుగులు చేసింది. నిన్న రాత్రి జరిగిన మరొక మ్యాచ్లో భారత్ ఆఫ్ఘనిస్తాన్ 47 పరుగుల తిడతో ఓడించింది. బార్బర్స్ లోని

బ్రిడ్జ్ టౌన్ లో ఈ మ్యాచ్ జరిగింది. ఈరోజు జరిగే మ్యాచ్లో ఇంగ్లాండ్ సౌత్ ఆఫ్రికా తో సెయింట్ లూసియా లో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభం అవుతుంది.

--------

As part of the 10th International Day of Yoga celebrations, about ten thousand people from different countries performed yoga at the iconic Times Square in New York City on Thursday. The Consulate General of India in New York, along with the Times Sqaure Alliance organised a day-long celebration, in which people showcased high enthusiasm for Yoga. The event featured seven Yoga sessions. The Consul General Binaya Pradhan greeted the participants, highlighting benefits of Yoga for both physical health and spiritual well-being, as well as its role in promoting harmony with nature.

**FM- PRE BUDGET MEET**: Finance Minister Nirmala Sitharaman today held

pre-Budget consultation with representatives from farmer associations and agriculture economists in New Delhi ahead of the forthcoming General Budget. The meeting was attended by Minister of State for Finance, Pankaj Chaudhary, Finance Secretary T.V. Somanathan, Chief Economic Adviser, V. Anantha Nageswaran, Secretary Department of Economic Affairs and senior officers from the Agriculture Ministry. Earlier, the Finance Minister had pre-budget meetings with leading experts of the financial and capital markets sector, industry leaders and associations as well as with leading economists.

--------

The CBI has registered a case in connection with UGC NET June 2024 examination. It comes after the exam was cancelled by the government. The case was registered against unknown persons on the basis of complaint, received from Secretary of Department of Education for compromising the integrity of the UGC NET exam. The case has been filed under sections of criminal conspiracy and cheating.

Bangladesh Prime Minister Sheikh Hasina will be arriving in New Delhi today on a two-day visit to India. During the visit, apart from holding bilateral consultations with Prime Minister Narendra Modi, she is scheduled to call on President Droupadi Murmu and Vice President Jagdeep Dhankhar.

**WORLD-MUSIC DAY-NAGALAND**

World Music Day is being celebrated today. Also known as Fête de la Musique, it is an annual celebration that promotes the power of music and its universal language. Musicians and music lovers from around the world come together to perform and enjoy various genres of music on World Music day. In Nagaland, musicians from across the state are organising several gigs and concerts to commemorate the day. Nagaland Chief Minister Neiphiu Rio has greeted the music fraternity and music lovers on the occasion of World Music Day. In a social media post, Rio said, today, we celebrate the universal language that transcends all boundaries. We celebrate music in all its forms & its impact on the human spirit, he added. The Chief Minister exuded hope that Music will continue to inspire and uplift us every day.